సూర్య | శుక్రవారం | 15 ఫిబ్రవరి 2008 | హైదరాబాద్

వ్యక్తిగత సంబంధాలపై

అవగాహన కల్పించడమే 'స్ఫూర్తి' లక్ష్యం

అంబర్‌పేట, ఫిబ్రవరి 14 (మేజర్‌న్యూస్)

పద్మినీ రంగరాజన్ ప్రదర్శిస్తున్న తొలు బొమ్మలాట

మానవ సంబంధాలు స్పష్టంగా ఉండాలని, అరమరకలు లేని విధంగా, అన్య భావాలకు తావు లేని విధంగా ఉండాలని స్ఫూర్తి థియేటర్ డైరెక్టర్ పద్మిని రంగరాజన్ అన్నారు. యువతి యువకుల మధ్య స్పష్టమైన ఆరోగ్యకరమైన సంబంధాలు ఉండాలని, ఆర్థికస్థితిగతులపై ప్రేమ బంధం ఆధారపడ వద్దని ఆమె అన్నారు. గురువారం హైదర్‌గూడలోని పి. ఎం.ఎస్‌లో ఆమె ఐశ్వర్య శర్మ, సుధా, సీతలతో కలిసి మాట్లాడారు. ప్రేమ ఒక్క రోజు కోసం కాదని, ఏడాదికి ఏడాదికి ప్రేమలను మార్చుకునేది కాదని ఆమె అన్నారు. అనాలోచితంగా, ఆకర్షణకులోను కావద్దని, అనంతరం తప్పు చేశామన్న భావనకు గురికావద్దని ఆమె ఉద్బోధిం చారు. పరస్పర అవగాహనతో స్త్రీ, పురుషుల మధ్య స్నేహ భావం పెంపొందించుకోవాలని ఆమె అన్నారు. స్ఫూర్తి థి యేటర్ మారుతున్న మానవ సంబంధాలను మరింత మెరుగు పరుచేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సంద ర్భంగాతొలు బొమ్మలాట ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థినీ, విద్యార్థులు, టీనేజ్ యువతీ,యువకులు, ఆడమగ వ్యక్తిగత సంబంధాలపట్ల స్పష్టతకలిగి ఉండాలనే విషయంపై అవగాహన కల్పించాడమే తమ ఉద్దేశ్యమన్నారు. ఒక్క అమ్మాయి ముగ్గురు అబ్బాయిలతో ఏ విధంగా చక్కటి స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించిందనే విషయాన్ని చక్క గా ప్రదర్శించారు.

Puppet Presentation on "Building Healthy Relationship" at Progressive Media Service-PMS, Hyderguda---Surya Telugu Daily Hyderabad Edition February15, 2008